# ఆగమైతే.. గోసపడుతాం

- కష్టాల కాంగ్రెస్ కావాలా.. సంక్షేమ బీఆర్ఎస్ పాలన కావాలా
- కేసీఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం
- అభివృద్ధి చూసి ఆశీర్వదించండి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి


తుక్కుగూడ పట్టణంలో జరిగిన రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 20: కష్టాల కాంగ్రెస్ కావాలా, సంక్షేమ బీఆర్ఎస్ పాలన కావాల్నా అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే తుక్కుగూడ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు పల్లెలు ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో అధికారం కోసం ప్రతిపక్షాలు సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి ఉన్న వారికి పట్టాలు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మాయలో ప్రజలు పడవద్దని.. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి వేల కోట్ల నిధులను తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు వివరించారు. ప్రజలకు కష్ట సుఖాల్లో అండగా ఉండే నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా దీవించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమీషన్ మాజీ సభ్యుడు చిలక మధ్రి నర్సింహ, కౌన్సిలర్లు సప్పిడి లావణ్యరాజు, బూడిద తేజస్వినీ శ్రీకాంత్‌గౌడ్, రెడ్డిగళ్ల సుమన్, బాధావత్ రవినాయక్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్‌రాజు, మహిళా అధ్యక్షురాలు పద్మాభాస్కర్‌రెడ్డి నాయకులు పెంటమల్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

***మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి..***

బడంగ్‌పేట, నవంబర్ 20: మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కనిపిస్తలేదంటే వారు కండ్లులేని కబోదులేనని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అల్మాస్‌గూడలలో సోమవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. భారీగా జనం తరలివచ్చిన ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, సంరెడ్డి స్వప్నావెంకట్ రెడ్డి, బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

***బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి.***

మహేశ్వరం, నవంబర్ 20: బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని గంగారం గ్రామ సీనియర్ నాయకుడు వీరానాయక్ తెలిపారు. సోమవారం గంగారంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ నాయక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో కులవృత్తుల వారికి ఆత్మగౌరవ భవనాలకు స్థలాలను కేటాయించిన ఘనత మంత్రి సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుందని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరించి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, పాండు, దేవా, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

***కారు గుర్తుకు ఓటేసి మరింత అభివృద్ధి చేసుకుందాం..***

ఆర్కేపురం, నవంబర్ 20 : మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా సోమవారం పంజాల అనిల్ కుమార్ కాలనీ, చెరుకుతోట కాలనీ, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్–2లో బీఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో కలిసి కారు గుర్తుకు ఓటేసి మంత్రి సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్, అనూప్ రాజు తదితరులు ఉన్నారు.

***మౌలిక వసతుల కల్పించిన మంత్రి..***

ఆర్కేపురం, నవంబర్ 20: ఆర్కేపురం డివిజన్‌లోని ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కల్పనకు మంత్రి సబితాఇంద్రారెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. సోమవారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, మహ్మద్ షఫీ తదితరులు ఉన్నారు.

***సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలి ..***

కందుకూరు నవంబర్ 20 : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ఆ పార్టీ నాయకులు తల్లోజు లక్ష్మణాచారి, బొక్క లోకేశ్వర్‌రెడ్డి, ఎండీ అంజద్, పిట్టల యాదయ్య, ముచ్చర్ల హన్మంత్‌తో కలిసి వ్యాపపారస్తుల వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***అభివృద్ధికి పట్టం కట్టాలి..***

ఆర్కేపురం, నవంబర్ 20 : ప్రజలు కోరిన విధంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని మంత్రి సబితాఇంద్రారెడ్డి అభివృద్ధి చేశారని, మళ్లీ గెలిపిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతుందని బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సరూర్‌నగర్ డివిజన్‌లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడారి యాదయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఛఠ్ పూజలు

చంపాపేట, నవంబర్ 20: ఉత్తర భారత్ నాగరిక్ సంఘ్ చైర్మన్ ఎన్‌కే సింగ్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ కోనేరులో సోమవారం రెండోరోజు ఛఠ్ (షష్టి) పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని నిర్వాహకుల కుటుంబ సభ్యులతో కలిసి కోనేరులో ఛఠ్ పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ్ చైర్మన్ ఎన్‌కే సింగ్, అమర్‌జిత్ సింగ్, డీకే తీవారీ, ఎస్ఎస్ యాదవ్, నరేందర్ భగత్, వినోద్‌జహ, దేవ్‌కుమార్, సుభాష్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

*ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ పాల్గొని.. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. భారీ ఎత్తున ప్రజలు పాల్గొని మద్దతు తెలిపారు.*

***ఎల్బీనగర్, నవంబర్ 20***




కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్‌ను కోరుతున్న బేర బాలకిషన్, బోయిని మహేందర్‌యాదవ్, తదితరులు


గంగారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌నాయక్


కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్‌ను అభ్యర్థిస్తున్న ఇంటూరి అంకిరెడ్డి, లోకసాని కొండల్‌రెడ్డి


కందుకూరు మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, తదితరులు


కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలంటూ ఓటర్‌ను అభ్యర్థిస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ, తదితరులు

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్ట్

సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.79 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదనపు డీసీపీ ఏవీఆర్. నర్సింహరావు కథనం ప్రకారం.. చంపాపేటకు చెందిన యశ్వంత్, ప్రవీణ్‌కుమార్ కలిసి మియాపూర్‌కు చెందిన ప్రసాద్ అనే బూకీ సహాయంతో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఎంపీ కింగ్, గో ఎక్స్ఛేంజ్ తదితర యాప్‌లలో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకొని బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బి.మధుసూదన్ బృందం చంపాపేటలో యశ్వంత్, ప్రవీణ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.